**292 వ అధ్యాయం**

# ٢٩٢ - بَابُ تَحْرِيم تَشَبُّهِ الرِّجَالِ بِالنِّسَاءِ وَالنِّسَاءِ بِالرِّجَالِ فِي لِبَاسٍ وَحَرَكَةٍ وَغَيْرِ ذٰلِكَ

## వస్త్రధారణలో, హావభావాల ప్రదర్శనలో పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషుల్ని అనుకరించటం నిషిద్ధం

١٦٣٣ - عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الْمُخَنَّثِينَ مِنَ الرِّجَالِ، وَالْمُتَرَجِّلاتِ مِنَ النِّسَاءِ.
وفي رواية: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الْمُتَشَبِّهِينَ مِنَ الرِّجَالِ بِالنِّسَاءِ، وَالْمُتَشَبِّهَاتِ مِنَ النِّسَاءِ بِالرِّجَالِ. رواهُ البُخاري.

1633. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్త్రీల వేష ధారణను అవలంబించే పురుషులను, పురుషుల వేషధారణను అవలంబించే స్త్రీలను శపించారు.

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: స్త్రీలను అనుకరించే పురుషుల్ని, పురుషుల్ని అనుకరించే స్త్రీలను దైవ ప్రవక్త (సల్లం) శపించారు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని లిబాస్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

స్త్రీల వేషధారణను, వారి అలవాట్లను, అభిరుచుల్ని అనుకరించే పురుషులను 'ముఖన్నస్' అంటారు. అలాగే పురుషుల వేషధారణను, అలవాట్లను అనుకరించే స్త్రీలను 'ముతరజ్జిల్'గా వ్యవహరిస్తారు. దేవుడు ప్రకృతిపరంగా స్త్రీ పురుషులిరువురిలోనూ వేర్వేరు స్వభావాలను సృష్టించాడు. అలాంటప్పుడు స్త్రీ పురుషులు ఒండొకరి స్వభావాల్ని అనుకరించే ప్రయత్నం చేయరాదు. అలా చేయటం దైవాగ్రహానికి కారణం అవుతుంది. నేడు పాశ్చాత్య సంస్కృతి దుష్ప్రభావానికి లోనైన స్త్రీలు కొందరు దేవుడు తమలో పొందుపరచిన స్వభావానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. దేవుడు కేవలం పురుషులకు మాత్రమే ప్రత్యేకించిన పనుల్ని కూడా చేయటానికి ప్రయత్నిస్తున్నారు. దేవుడు వారి మీద ఎటువంటి బరువు బాధ్యతలు ఉంచనప్పటికీ వారు స్వయంగా తమ మీద తలకు మించిన భారం మోపుకుంటున్నారు. ఈ విధంగా ఆధునికత

మోజులోపడిన స్త్రీలు పాశ్చాత్య సంస్కృతిని గుడ్డిగా అనుకరిస్తూ తమ ఆత్మలకు తామే అన్యాయం చేసుకుంటున్నారు.

١٦٣٤ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَعَنَ رَسُولُ اللهِ ﷺ الرَّجُلَ يَلْبَسُ لِبْسَةَ المَرْأَةِ، وَالمَرْأَةَ تَلْبَسُ لِبْسَةَ الرَّجُلِ. رواهُ أبو داودَ بإسناد صحيح.

1634. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) స్త్రీల దుస్తుల్లాంటి దుస్తుల్ని ధరించే పురుషుల్ని, పురుషుల దుస్తుల్లాంటి దుస్తుల్ని ధరించే స్త్రీలను శపించారు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

(సుననె అబూదావూద్‌లోని లిబాస్ ప్రకరణం)

١٦٣٥ ـ وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا: قَوْمٌ مَعَهُمْ سِيَاطٌ كَأَذْنَابِ الْبَقَرِ يَضْرِبُونَ بِهَا النَّاسَ، وَنِسَاءٌ كَاسِيَاتٌ عَارِيَاتٌ مُمِيلَاتٌ مَائِلَاتٌ، رُؤُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ المَائِلَةِ لَا يَدْخُلْنَ الجَنَّةَ، وَلَا يَجِدْنَ رِيحَهَا، وإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَكَذَا» رواهُ مسلم. معنى «كاسيات» أَيْ: مِنْ نِعْمَةِ اللهِ «عَارِيَاتٌ» مِنْ شُكْرِهَا. وَقِيلَ: مَعناهُ: تَسْتُرُ بَعْضَ بَدَنِهَا، وَتَكْشِفُ بَعْضَهُ إظْهَاراً لِجَمَالِهَا

1635. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన మరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నరకవాసుల్లో రెండు రకాల వారుంటారు. వారిని నేను కూడా చూడలేదు. (అంటే వీరు రాబోవు కాలంలో పుడతారు). వారిలో ఒక రకం వారి దగ్గర ఆవుతోకల్లాంటి కొరడాలు ఉంటాయి. వారు వాటితో జనాన్ని కొడతారు. రెండవ రకం వారు స్త్రీలు. వీరు దుస్తులు ధరించినప్పటికీ నగ్నంగానే ఉంటారు. ప్రజల్ని ఆకర్షిస్తారు. ప్రజలచేత ఆకర్షించబడతారు. వారి తలలు బుఖ్తీ ఒంటెల యొక్క ఒంగిన మూపురాల మాదిరిగా ఉంటాయి. ఇలాంటి స్త్రీలు స్వర్గానికి వెళ్ళలేరు. అంతేకాదు, స్వర్గసువాసన అల్లంత

ونحوه، وقيل: تَلْبَسُ ثَوْباً رَقِيقاً يَصِفُ لَوْنَ بَدَنِهَا، وَمَعْنَى «مَائِلاتٌ» قِيل: عَنْ طَاعَةِ اللهِ تعالى وَمَا يَلْزَمُهُنَّ حِفْظُهُ، «مُمِيلاَتٌ»: أَيْ: يُعَلِّمْنَ غَيْرَهُنَّ فِعْلَهُنَّ المَذْمُومَ، وَقِيلَ: مَائِلاَتٌ يَمْشِينَ مُتَبَخْتِرَاتٍ، مُمِيلاَتٍ لِأَكْتَافِهِنَّ، وَقِيلَ: مَائِلاَتٌ يَمْتَشِطْنَ المِشْطَةَ المَيْلاَءَ: وَهِيَ مِشْطَةُ البَغَايَا. و«مُمِيلاَتٌ»: يُمَشِّطْنَ

దూరం నుంచే గుభాళిస్తూ ఉంటుంది. అయినప్పటికీ వారికి దాని సువాసన కూడా రాదు. (ముస్లిం)

'కాసియాత్' అంటే దేవుడు అనుగ్రహించిన దుస్తులు ధరించి ఉంటారు. 'ఆరియాత్' అంటే ఆ అనుగ్రహానికి కృతజ్ఞతలు తెలుపుకోనివారు. కొంత మంది దృష్టిలో 'ఆరియాత్' అంటే తమ అందచందాలను ఇతరు లకు చూపెట్టే ఉద్దేశ్యంతో తమ శరీరంలోని కొంతభాగాన్ని దుస్తులతో కప్పి మిగతా భాగాన్ని నగ్నంగా ఉంచు కునేవారు. ఆరియాత్ అంటే తమ శరీరపు తళుకు బెళుకులు కానవచ్చే విధంగా పల్చటి దుస్తులు ధరించిన వారని మరి కొందరు అభిప్రాయపడ్డారు. 'మాయిలాత్' అంటే దైవవిధే యత పట్ల, తాము నెరవేర్చవలసిన విధుల పట్ల వైముఖ్యం చూపేవారనీ, 'ముమీలాత్' అంటే తాము చేసే చెడు పనులు ఇతరులకు కూడా నేర్పే స్త్రీలని కొందరు అభిప్రాయపడగా, మరి కొందరు మాయిలాత్ అంటే వయ్యారాలు పోతూ నడిచేవారనీ, ముమీలాత్ అంటే భుజాలు ఎగరేసుకుంటూ నడిచే వారని అభిప్రాయపడ్డారు. ఇంకొందరు మాయిలాత్ అంటే తమ శిరోజాలను బాగా అలంకరించుకొని ఆకర్షణీయంగా తయారయ్యేవారని (వ్యభిచారి

غَيْرِهِنَّ تِلْكَ المِشْطَةَ. «رُؤُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ» أَيْ: يُكَبِّرْنَهَا وَيُعَظِّمْنَهَا بِلَفِّ عِمَامَةٍ أَوْ عِصَابَةٍ أَوْ نَحْوِهِ.

ఖులు ఈ విధంగా తయారవుతారు), ముమిలాత్ అంటే ఇతరుల శిరోజాలను కూడా ఆ విధంగా అలంకరించే వారు అని అభిప్రాయపడ్డారు. వారి తలలు బుఖ్తీ ఒంటెల మూపురాల మాదిరిగా ఉంటాయ్యంటే వారు తమ శిరోజాలను వోణీతోగాని లేక మరేదైనా బట్టతో గాని చుట్టుకోవటం మూలంగా వారి తలలు ఎత్తుగా ఉంటాయన్న మాట.

*(సహీహ్ ముస్లింలోని లిబాస్, జీనహ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ప్రజలపై దౌర్జన్యం చేసేవారిని ఈ హదీసులో తీవ్రంగా హెచ్చరించటం జరిగింది. నేరం చేసినందుకు శిక్షగా కొరడా దెబ్బలు కొట్టడం దౌర్జన్యం క్రిందికి రాదు. అన్యాయంగా ప్రజల్ని కొట్టడం మాత్రమే దౌర్జన్యం క్రిందికి వస్తుంది. ఇది మహాపాపం. నిస్సిగ్గుగా, పరదా నిబంధనల్ని ఏ మాత్రం లెఖ్క చేయకుండా తమ అంద చందాలను, సౌందర్యాలంకరణలను జనుల ముందు ప్రదర్శిస్తూ తిరిగే స్త్రీలను కూడా ఈ హదీసు హెచ్చరిస్తోంది. చెడుపనులకు పాల్పడే స్త్రీలు మాత్రమే సాధారణంగా ఇటువంటి చేష్టలకు ఒడిగడుతుంటారు. ఈ విధంగా సౌందర్యాన్ని ప్రదర్శించి స్త్రీలు పురుషులను ఆకర్షించి ఉభయులూ చెడులో ఇరుక్కుపోవటానికి కారణమవుతుంటారు. తమ శిరోజాలను వివిధ రకాలుగా అలంకరించుకుంటారు. స్త్రీ తన శిరోజాలను అలంకరించుకోవటం, అందంగా ముస్తాబుకావటం తప్పు అని ఇస్లాం అనడం లేదు. అటువంటి అందచందాలను పర పురుషుల ముందు ప్రదర్శించటమే తప్పు అని అంటుంది ఇస్లాం. ఎందుకంటే సృష్టికర్త అయిన అల్లాహ్ స్త్రీ పురుషుల మధ్య ఒక ఆకర్షణను పొందు పరిచాడు. అయితే ఆ ఆకర్షణను ధర్మసమ్మతమైన రీతిలోనే వినియోగించాలని నియమం పెట్టాడు. ఇది దేవుడు మనిషికి పెట్టిన పరీక్ష. కనుక సృష్టికర్త నిర్ణయించిన హద్దులను మానవులు ఏ మాత్రం అతిక్రమించినా ఆ ఆకర్షణ ఒక్కసారిగా భగ్గుమని క్రమక్రమంగా అది వికృతరూపం దాల్చడానికి కూడా అవకాశం ఉంది. స్త్రీ అందచందాలు, ఆమె సౌందర్యపు తళుకు బెళుకులు అతి ఎక్కువగా ఈ ఉపద్రవానికి కారణమవుతాయన్న సత్యాన్ని ఎవరూ విస్మరించలేరు. అందువల్ల స్త్రీలు ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని ఇస్లాం ప్రభోధిస్తోంది.